జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
గురువారం 23, అక్టోబర్ 2025
www.prajajyothinews.com

## పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి



- పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే పరికరాలపై విద్యార్థులకు అవగాహన
- బాలానగర్ పోలీస్ ఓపెన్‌హౌస్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన
- విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన బాలనగర్ డిసిపి సురేష్ కుమార్, ఏసిపి నరేష్‌రెడ్డి

వివరాలు 4లో..



జంట జలాశయాలకు మరోసారి..

# పెరిగిన వరద

- హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాల నుండి నీటి విడుదల
- గండిపేట జలాశయం నుండి 2 గేట్లు, 2 ఫీట్లు పైకి ఎత్తి నీటి విడుదల
- జలాశయానికి 100 క్యూసెక్కు ఇన్ఫ్లో రాగా, అవుట్ లో
- 460 క్యూసెక్కులు హిమాయత్ సాగర్ జలాశయం నుండి 2 గేట్లు, 3 ఫీట్లు పైకి ఎత్తి దిగువకు నీటి విడుదల
- జలాశయానికి 600 క్యూసెక్కులు ఇన్ఫ్లో రాగా, అవుట్ ఫ్లో 1,365 క్యూసెక్కులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు.
మళ్లీ జంట జలాశయాలు హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలకు వరద ఉధృతి పెరగడంతో మరోసారి జలాశయాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. గండిపేట (ఉస్మాన్ సాగర్) జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 పీట్లు, ప్రస్తుత నీటిమట్టం 1789.80కి చేరింది దీంతో గండిపేట జలాశయం 2 గేట్లను, 2 ఫీట్ల మీద పైకి ఎత్తి 460 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 ఫీట్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763.35 ఫీట్లు, దీంతో జలమండలి అధికారులు 2 గేట్లను, 3 పీట్ల మీద పైకి ఎత్తి 1365 క్యూసెక్కుల నీటిని మూసి లోకి విడుదల చేశారు. దీంతో మూసి దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ వరద పెరిగే ప్రమాదం ఉన్నందున జలమండలి గేట్లను మరింత తెరిచే అవకాశం ఉన్నందున మూసి పరివాహక ప్రాంతాలకు దూరంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు.

వివరాలు 6లో..



## సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో 303 కోట్ల నిధులతో అభివృద్ధి

- చరిత్రలో నిలిచిపోయిన కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తాం
- నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ వెల్లడి

7 లో..



## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

- సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



2లో..

# బస్తీ దవఖానాలో సమస్యల తాండవం చెత్త, దుర్వాసన, వీధి కుక్కల బెడదతో ప్రజలు, సిబ్బంది ఇబ్బందులు

**ఒక బాత్రూమ్ కూడా లేకపోవడం వల్ల మహిళలు ఇబ్బంది పడుతున్నాం**

**బస్తీ దవాఖానలో ఐదు నెలల నుండి జీతాలు లేవు**

**డాక్టర్ సృజల ప్రభుత్వానికి సూటి ప్రశ్న**







**సికింద్రాబాద్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** సీతాఫల్మండీ డివిజన్‌లోని బస్తీ దవఖానా ప్రస్తుతం సమస్యల గూటిగా మారింది. పేరుకే "బస్తీ దవఖానా" అనిపించినా, వాస్తవానికి చెత్త, దుర్వాసన, వీధి కుక్కల బెడదతో ప్రజలు, వైద్యసిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజు వందలాది మంది తమ ఆరోగ్య సమస్యలతో ఇక్కడికి చేరుకుంటుంటారు. అయితే దవఖానాకు వెళ్లాలంటే ముందుగా చెత్త చెదారంతో నిండిన రహదారిని దాటాల్సి వస్తోంది. దవఖానా పరిసరాల్లో దుర్వాసనతో ఊపిరి పీల్చుకోవడం కష్టమవుతోంది. వీధి కుక్కలు దవఖానా ప్రాంగణంలో తిరుగుతుండటంతో రాబిస్ ఇంజక్షన్ కోసం వచ్చిన ప్రజలు భయంతో వెనుదిరుగుతున్న పరిస్థితి నెలకొంది. "ఇది ప్రజలకు ఎంతో అవసరమైన దవఖానా అయినా, పరిసరాల అస్వచ్ఛతతో పాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం" అని వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఎమర్జెన్సీ బాత్‌రూమ్ పరిస్థితి కూడా దారుణంగా ఉందని డాక్టర్ సృజల, స్టాఫ్ నర్స్ రమ్య తెలిపారు.

"బాత్‌రూమ్‌లో నీళ్లు లేవు, చెత్త సామాన్లతో నిండిపోయింది. ప్రతిరోజు వందల సంఖ్యలో వచ్చే ప్రజలకు ఒక ఉపయోగించదగిన బాత్‌రూమ్ కూడా లేకపోవడం చాలా ఇబ్బంది కలిగిస్తోంది. ముఖ్యంగా మహిళలకు మరింత సమస్య" అని వారు వివరించారు. అదేవిధంగా గత ఐదు నెలలుగా తమ జీతాలు అందకపోవడం పట్ల సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "జీతాలు లేకపోవడంతో జీవనాధారం కష్టమైపోతోంది అని తెలిపారు. ఒకవైపు చెత్త, దుర్వాసన, మరోవైపు కుక్కల బెడద ఇలాంటి పరిస్థితుల్లో ఎలా పనిచేయాలి?" అని ప్రశ్నించారు. స్థానిక ప్రజలు, రోగులు కూడా అధికారులు వెంటనే స్పందించి బస్తీ దవఖానాలో స్వచ్ఛత, భద్రతా చర్యలు తీసుకోవాలని, వెంటనే మా జీతాలు చెల్లించాలని బస్తీ దవాఖాన డాక్టర్స్ , నర్సులు కోరుతున్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయం

- సబ్బండ వర్గాల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం
- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి







**తలకొండపల్లి అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయంమనీ అర్హత కలిగిన పేదలందరికీ ఇళ్ల కలను దశలవారీగా నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రములో బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసారు. అనంతరం లబ్ధిదారులు పోతుగంటి మాధవి,పోతుగంటి సిద్దమ్మ మరియు నూకం నర్సమ్మలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం మరియు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో మంజూరు అయినా ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడింగ్ పత్రాలను లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పదేండ్ల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేసారనీ ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వంమనీ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయినా లబ్ధిదారులకు 5లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల కలను దశలవారీగా నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ డైరెక్టర్ అంజయ్య గుప్తా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ,డిసిసి ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పెరుమాళ్ల కృష్ణ,నాయకులు అవాంఛ నరసింహ రాజిరెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్,పుట్ట పాండు,బొల్ల యాదగిరి,మీసేవ మల్లేష్, పోతుగంటి గణేష్,కాటిక నరేష్ ఆరిఫ్,నూకం శేఖర్,పెరుమల సురేష్,పోతగంటి జంగయ్య,పోతుగంటి రమేష్,పోతుగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**శామీర్ పేట్, అక్టోబర్ 22,(ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీ శానిటైజర్ సూపర్వైజర్ మోహన్ సింగ్ కుమారుడు సిద్దార్థ నాయక్ మొదటి పుట్టినరోజు వేడుకలు బుధవారం మెదక్ జిల్లాలోని ఏడుపాయల దుర్గమ్మ ఆలయ ఆవరణలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మూడుచింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కమిషనర్ పవన్ కుమార్, సిద్ధార్థ నాయక్ పుట్టినరోజు వేడుకలలో పాల్గొని చిన్నారుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల ప్రభాకర్ రెడ్డి బలరాం రెడ్డి వెంకట్ రెడ్డి , బసవ రెడ్డి, మహేష్, రాజేశ్వర్ రెడ్డి,తునికి వెంకటేష్,రాజు, ఆకుల నాగేష్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి ఘనంగా సదర్ సంబురాలు ..

**బోయినపల్లి జరిగిన సదర్ సంబురాలలో పాల్గున్న జంపన ప్రతాప్ ,మహేశ్వర్ రెడ్డి , పాండు యాదవ్.**



**బోయినపల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని బోయినపల్లి స్థానిక యాదవ సంఘం ఆధ్వర్యంలో బోయినపల్లి పోలీస్ స్టేషన్ వద్ద సదర్ ఉత్తవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ , జక్కుల మహేశ్వర్ రెడ్డి , బోర్డు ఆరవ వార్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ , బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ టీ. ఎన్ శ్రీనివాస్ లు హాజరై శ్రీ కృషుడికి దున్నపోతుల కు ప్రత్యక పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు ,ఈ నేపథ్యం లో సదర్ ఉత్సవాలతో ఈ ప్రాంతం కోలాహలం నెలకొంది. దీపావళి తర్వాత ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలను జరుపుకోవడం అ-నవాయితీగా వస్తుంది. సదర్ వేడుకల సందర్బంగా అందంగా అలంకరించిన దున్నపోతులను డీ.జే పాటలకు అనుగుణంగా ఆడించిన విన్యాసాలు ప్రేక్షకులను ఆకర్షించాయి అనంతరం వివిధ పార్టీ ల నాయకులు యాదవ సంఘం నాయకులూ చేసిన తీన్మార్ నృత్యాలు అందరిని విశేషంగా ఆకర్షించారు .

## శ్యామ్ కుమార్ చర్యతో బోర్ వెల్ పునరుద్ధరణ...

**కాలనీ వాసుల ఆనందం వెల్లివిరిసింది..**



**బోయిన్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** తిరుమలగిరి విలేజ్ ఇన్ఫ్యాంట్రీ జీజస్ కాలనీలోని బోర్ వెల్ గత కొన్ని రోజులుగా పనిచేయకపోవడంతో స్థానికులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం గురించి కాలనీ వాసులు కంట ోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు ప్యారా సాని శ్యామ్ కుమార్ సంప్రదించారు. వెంటనే ఆయ ్రన కంటోన్మెంట్ అధికారులతో మాట్లాడి బోర్ వెల్‌ను మరమ్మతు చేయాలని సూచిం చడంతో, బోర్డు సిబ్బంది బుధవారం రి పేర్ చేసి మళ్లీ ఫిట్టింగ్ పూర్తిచేశారు. దీంతో కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ శ్యామ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు రాజా రెడ్డి, ఉమేష్, గోవింద్ రాజ్, సూరి, శంకర్తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కేశంపేట అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కార్యక్రమం ప్రారంభంకొండారెడ్డిపల్లి యువకుల సేవా స్ఫూర్తికి అభినందనలుహైదరాబాద్, గచ్చిబౌలి:అమరవీరుల దినోత్సవం సందర్భంగా సైబరాబాద్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి గారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో కేశంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన యువకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, దశరత్, శ్రీశైలం, అసిఫ్, కర్ణాకర్ లు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సేవా స్ఫూర్తితో ముందుకు వచ్చిన ఈ యువకులను కమిషనర్ అవినాష్ మహంతి గారు అభినందించి, యువత రక్తదానానికి ముందుకు రావడం సమాజానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు..

## శిశుమందిర్ పాఠశాల అభివృద్ధికి సాహితి కలివేముల 50 వేల రూపాయలు అందజేత




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** దుండిగల్ సరస్వతి విద్యా మందిర్ అభివృద్ధికి సాహితీ కలివేముల జన్మదిన సందర్భంగా చిరు కానుక గా బీజేపీ మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మియాపూర్ నివాసితులు కలివేముల మనోహర్ కుమార్తె సాహితీ తన జన్మదిన సందర్భంగా వరుసగా 10వ సంవత్సరం దుండిగల్ శిశు మందిర పాఠశాలకు అభివృద్ధికి తన యొక్క ఒక నెల వేతనంను రూ. 50000.00 ( ఏబది వేల రూ.) శ్రీ సరస్వతీ విద్యాపీఠం దుందిగల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ కి సాహితీ కలివేముల అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రధాన కార్యదర్శి మహేష్, యాదగిరి కలివేముల, మహాలక్ష్మీ ,మంజుల,మనోహర్ కలివేముల పాల్గొన్నారు.

## మన్సూరాబాద్ హయత్ నగర్ ఘనంగా సదర్ పండుగ వేడుకలు

### జక్కిడి రఘువీరారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ లో రాము యాదవ్ నిర్వహించిన సదర్ ఉత్సవంలో మరియు హయత్నగర్ ప్రాంతంలో ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా జెక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ యాదవుల సాంప్రదాయ ప్రతీక ఈ సదర్ పండుగ అని అన్నారు దున్నపోతును ఎంతో అలంకరణ చేసి వాటితో కుస్తీ చేసే విన్యాసాన్ని ప్రేక్షకులకు ఎంతగానో అలరిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో యువకులు పెద్దలు, చిన్నారులు ఎంత ఉత్సాహంతో చూసేందుకు ఆసక్తి కనబరుస్తారు వేణు యాదవ్, శ్యామ్ యాదవ్, అఖిల్ యాదవ్ మరియు వారి మిత్రులు కలిసి ఏర్పాటు చేసిన సదర్ ఉత్సవాలలో, అలాగే హయత్నగర్ యాదవ్ సంఘం వారు ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళనంలో పాల్గొనడం జరిగింది. అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాలను నిర్వహించిన యాదవ సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ కార్యక్రమాలకు నన్ను ఆహ్వానించినందుకు వారికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు

## పురుగుల మందు సేవించి యువకుడు మృతి



**తలకొండపల్లి అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో ఓ యువకుడు పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్ఐ ఎ.శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం తలకొండపల్లి మండల పరిధిలోని గొర్విపల్లి గ్రామానికి చెందిన వసువ్వుల మల్లేష్(27) తుక్కుగూడలో ఓ ప్రైవేటు హాస్పిటల్లో విధులు నిర్వహించేవాడు. గత కొన్ని రోజుల నుంచి కుటుంబ ఆర్థిక విషయంలో వాళ్ళ నాన్నతో తరచుగా గొడవపడేవాడనీ దాంతో ఆర్థిక ఇబ్బందుల వల్ల జీవితంపై విరక్తి చెంది ఇనెల 18నాడు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేనిది చూసి గుర్తుతెలియని పురుగుల మందు తాగడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అ సమయంలో వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యుల సలహా మేరకు ఉస్మానియా హాస్పిటల్ హైదరాబాద్లో అడ్మిట్ చేసినారు. బుధవారం ఉదయం నాలుగు గంటల సమయంలో చికిత్స పొందుతూ మరణించాడని డ్యూటీ డాక్టర్లు నిర్ధారించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# మహిళల సమగ్ర ఆరోగ్యమే లక్ష్యంగా ఎస్థటిక్ డిపార్ట్‌మెంట్ ప్రారంభం

### అపోలో క్రేడిల్ చిల్డ్రన్స్ హాస్పిటల్, జూబ్లీ హిల్స్‌లో తన సేవల విస్తరణ



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** జూబ్లీ హిల్స్‌లోని అపోలో క్రేడిల్ %ఆ% చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎస్థటిక్ డిపార్ట్‌మెంట్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ విభాగం మహిళల శరీర ఆరోగ్యం, ముఖ్యంగా అంతర్గత భాగాల ఫంక్షనల్, కాస్మెటిక్ మెరుగుదల కోసం సమగ్ర సేవలు అందిస్తుంది. ఈ కేంద్రంలో ప్రసవానంతర కాలంలో ఎదురయ్యే వజైనల్ లాక్సిటీ, వజైనల్ డ్రైనెస్, పోస్ట్-పార్టం, పెరి-మెనోపాజల్, పోస్ట్-మెనోపాజల్ దశల్లో వచ్చే ఇతర సమస్యలకు ఆధునిక పరిష్కారాలు కలవు. ఈ సేవలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా రూపొందించారు. అత్యంత సురక్షితంగా, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా శాస్త్రీయ ఆధారాలతో కూడిన వైద్య పద్ధతులు ఉంటాయి. ఈ విభాగం ముఖ్య వైద్య సేవలు, క్లినికల్, ఎస్థటిక్, సర్జికల్,చర్మ వైద్య సేవలు,అధునాతన లేజర్ చికిత్సలు,థెరపీలు కూడా అందించనుంది. మహిళల ఆరోగ్యం,సౌందర్యానికి సమగ్ర సేవలు అందించడం లక్ష్యం. దేశంలో సెక్సువల్ వెల్‌నెస్ మార్కెట్ 2032 నాటికి 1.3 బిలియన్ నుంచి 2.4 బిలియన్లు అయ్యే అవకాశం ఉందని అంచనా. ఈ విభాగంలో గర్భధారణ, ప్రసవం,హార్మోన్ల మార్పులు,వృద్ధాప్యం వంటి ప్రధాన దశల తర్వాత మహిళ శరీరంలో ఏర్పడే నిర్మాణాత్మక, క్రియాత్మక మార్పులను పరిష్కరించనుంది. ఎందుకంటే, జీవితంలో వచ్చే శారీరక మార్పుల వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ సమస్యలకు చికిత్స చేయడం ద్వారా మహిళల లైంగిక ఆరోగ్యం మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపరచడం మా లక్ష్యం. ఈ సందర్భంగా అపోలో హెల్త్ అండ్ లైఫ్‌స్టైల్ లిమిటెడ్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ అగర్వాల్ మాట్లాడుతూ... ఈ కాలం మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం అవసరమైన అన్ని రకాల సేవలను అందించడంలో అపోలో పూర్తిగా కట్టుబడి ఉంది. మహిళ జీవితంలోని ప్రతి దశలో,ఆమె మానసిక మరియు శారీరక ఆరోగ్యం కోసం ప్రత్యేకమైన జాగ్రత్తలు అవసరమని మేము బాగా అర్థం చేసుకున్నాము. ఇప్పుడు ఈ సేవలను అపోలో క్రేడిల్ ద్వారా అందించడం ద్వారా,మా సమగ్ర సేవల పరిధిని మరింత విస్తరించుచున్నాము అన్నారు.

# కంటోన్మెంట్ బోర్డుకు 303 కోట్ల నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే వచ్చాయి

### ప్రజా భాగస్వామ్యంతో పనులు చేపట్టాలని ఎమ్మెల్యే గణేష్ సూచన



**సికింద్రాబాద్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో లభించిన మూడు వందల మూడు కోట్ల రూపాయలతో చేపట్టబోయే నాలాలు, డ్రైనేజీ నిర్మాణ పనులపై బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, హెచ్ఎండిఏ, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ "కంటోన్మెంట్ బోర్డుకు ఇంత భారీ నిధులు రావడం చరిత్రలో ఇదే తొలిసారి. ఈ నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే లభించాయి. ప్రజల సూచనలతో, అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులను ప్రణాళిక చేయాలి" అని తెలిపారు. టెండర్లు ఖరారు కావడానికి ముందు ప్రజల అభిప్రాయాలు స్వీకరించి, ఏ ప్రాంతాల్లో నాలాలు, డ్రైనేజీ పనులు చేయాలో నిర్ణయించాలని సూచించారు. ముప్పై రోజుల్లో టెండర్లు పూర్తవుతాయని, ప్రజలు తమ వినతులు, సలహాలను కంటోన్మెంట్ బోర్డుకు అందజేయాలని ఎమ్మెల్యే గణేష్ విజ్ఞప్తి చేశారు. డ్రైనేజీలు, రహదారుల పనులను ఒకేసారి పూర్తి చేస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కంటోన్మెంట్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.



# జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ విజయం తథ్యం

### - జోష్యం చెప్పిన సిహెచ్ ప్రభాకర్ గౌడ్

**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ, కూకట్ పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు సూచనలతో ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ బూత్ నంబర్. 90 పరిధిలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ ప్రభాకర్ గౌడ్ స్థానిక నాయకులు, రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ భద్రుద్దీన్ తో కలిసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ కు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. బాలాజీ నగర్ డివిజన్ బిఆర్ఎస్ నేతలు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రచారంలో ప్రజలు చురుకుగా పాల్గొంటున్నారని, కాలనీలోని ప్రజల నుండి కూడా సానుకూలంగా స్పందన వస్తుందని గెలిచేది బిఆర్ఎస్ అభ్యర్థి సునీత గోపీనాథ్ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూమండ్ల అశోక్, తిరుపతి రావు, రమేష్ గౌడ్, రవీందర్, శారద తదితరులు పాల్గొన్నారు.



# అటానమస్ కాలేజీల ఆగడాలను అరికట్టాలి

## - నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాల నాయకులు



**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :** జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ పరిధిలోని అటానమస్ కాలేజీల ఆగడాలను రోజు రోజు పెచు మిరిపోతున్నాయని జేఎన్టీయూ విద్యార్థి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏసీఈ ఇంజనీరింగ్ కళాశాలో బి టెక్ 4వ. సంవత్సరంలో 120 మంది గాను సుమారు 70 మందికి గ్రేస్ మార్కులు పేరిట డబ్బులు వసూలు చేసి అందరిని పాస్ చేయడం జరిగిందన్నారు. ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ యొక్క యూజీ అటానమస్ స్టేటస్ రద్దు కోసం యుజిసి కి లేటర్ రాయాలి, జెఎన్టియు యూనివర్సిటీ ఉన్నదా అధికారులు అఫిలియేషన్ రద్దు చేయాలి, కాలేజీ 1,2,3 సంవత్సరాల విద్యార్థుల సమాధాన పత్రాలు తెప్పించుకొని యూనివర్సిటీ పరీక్షల విభాగం వారు ఒక ఉన్నత స్థాయి కమిటీని నియమించి ఆ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సెమిస్టర్ యొక్క సమాధాన పత్రాలు మూల్యాంకనం మరల చేసి అందులో దాగి ఉన్నటువంటి నిజానికి నిగ్గు తేర్చాలని విద్యార్థి సంఘాల తరఫున మేము కోరుతున్నామని అన్నారు. అట్లానే ఒక్క ఏసీఈ కాలేజీలోనే ఇంత దందా నడుస్తా ఉంటే సుమారు 90 పైచిలుకు అటానమస్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నట్లు వంటి జేఎన్టీయూ అఫిలియేట్ కింద ఉన్నటువంటి ఈ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు ఎన్ని దందాలు చేస్తున్నాయి. యూనివర్సిటీ పరీక్షల విభాగము యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఎంతో పకడ్బందీగా ఎప్పటికప్పుడు రివ్యూ చేస్తూ దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నా గానీ వాళ్ళ కళ్ళు కప్పి ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు చేస్తున్నటు వంటి ఘరానా మోసాలను అడ్డుకోవాలని తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే ఈ ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల యొక్క ఈ పాస్ చేసే దందాను అడ్డుకోవడానికి యూనివర్సిటీ, ప్రభుత్వము రెండు కలిసి ఒక పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ముందుగా ఏసీఈ ఇంజనీరింగ్ కాలేజీ యొక్క అఫిలియేషన్ రద్దు చేయాలని, యూజీసీ అటానమస్ ను రద్దు చేయాలని, అఫిలియేట్ యూనివర్సిటీగా యుజిసికి రికమండేషన్స్ పంపించాలి ఇటువంటి నీచమైన, హేమైనా చర్యకు పాల్పడుతున్నటు వంటి గోపాలకృష్ణమూర్తి పైన క్రిమినల్ చర్యలకు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ వారు దీన్ని చాలా లోతైన విశ్లేషణ చేసి విచారణ చేసి ఇంకో సారి ఏ కళాశాల యాజమాన్యాలు ఇటువంటి దందాలు చేయకుండా కట్టు దిట్ట మైనటువంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ విద్యార్థి సంఘాల నాయకులు అంబటి విశ్వజ్ఞతేజ, జవ్వాజి దిలీప్, ఎరవెల్లి జగన్, భాను ప్రకాష్ నాయక్, తేజ, శ్రవణ్,సుజయ్,రంజిత్, శ్రీను, నిహాన్, రాజ్ కుమార్, శ్రీనికేతన్, ఆనంద్, ధనుంజయ్, సాయి రామ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

### పోలీసులు విధి నిర్వహణలో ఉపయోగించే పరికరాలపై విద్యార్థులకు అవగాహన

### బాలానగర్ పోలీస్ ఓపెన్‌హౌస్‌కు విద్యార్థుల నుంచి విశేష స్పందన

### విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన బాలనగర్ డిసిపి సురేష్ కుమార్, ఏసిపి నరేష్ రెడ్డి



**బాలానగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన 'ఓపెన్‌హౌస్' కార్యక్రమం విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పోలీసుల విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, ఇతర పరికరాలను పరిశీలించడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన పొందారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, విధి నిర్వహణలో వారు ఉపయోగించే ఆయుధాలు, పరికరాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ (ఐపీఎస్), ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఇటీవల నిజామాబాద్‌లో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఓపెన్ హౌస్‌లో భాగంగా డీసీపీ సురేష్ కుమార్ స్వయంగా విద్యార్థులకు పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. శిబిరంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆయుధాలను పరిశీలించడంతో పాటు, వాటిని ఏ విధంగా, ఏ సందర్భంలో పోలీసులు వినియోగిస్తారో వివరించి అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఆయుధాల గురించి తెలుసుకుని, తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. పోలీసుల విధి నిర్వహణలో కష్టాన్ని, శ్రమను అర్థం చేసుకుని వారి నుంచి స్ఫూర్తిని పొందాలని డీసీపీ సురేష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. సమాజ భద్రత, దేశ రక్షణకు అమరులైన పోలీసుల త్యాగాలను వారోత్సవాల్లో భాగంగా స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, బ్రైట్ కాన్సెప్ట్, హెచ్ఏఎల్ సెకండరీ, నావజ్యోతి, సదశివా, శ్రీ సాయి విద్యానికేతన్, విజన్ మోడల్ హై స్కూల్, సెయింట్ ఇజాక్ అడ్వంట్ స్కూల్ విద్యార్థులు సుమారు 1000 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ రకాల ఆధునిక ఆయుధాలు, ఆయుధ పరికరములు, కమ్యూనికేషన్ పరికరములు, వాటి పనితీరుకు సంబంధించిన వివరాలను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు హాజీ మియా, సరితా రెడ్డి, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, ఐటీ సెల్, క్లూస్ టీం, ట్రాఫిక్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాదేవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా పోలీసుల అమరవీరుల దినోత్సవం

### పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో కలిసి పోలీస్ అమరవీరుల దినోత్సవం

### అమరవీరుల దినోత్సవంలో పాల్గొన్న సీఐ నాయక్, ఎస్సై శ్రీనివాస్, ఏఎస్సై శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ ఎస్ఐ నారాయణ




**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :**కొంపల్లిలో మహాదేవ్ సేవర్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అమరవీరులకు కొవ్వొత్తుల ర్యాలీ చేసి ఈ మధ్య కాలంలో విధి నిర్వహణలో హత్యకు గురైన సిసి ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసులను గౌరవించే విధంగా మహాదేవ్ సేవ ట్రస్ట్ వారు ఈ కార్యక్రమం నిర్వహించినందుకు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ప్రజలు పోలీసులను గౌరవించాలని ప్రజాసేవకై వాళ్ళు చేసే సేవను మనం గుర్తించాలని తెలియజేశారు. తదనంతరం ట్రస్టు సభ్యులు పోలీసు అధికారులను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సేవలో మేము సైతం ముందున్నామంటూ తమ వంతు సహాయ సహకారాలు అందించిన నందక హాస్పిటల్, వాసుదేవ్ కో ఆపరేటివ్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ్ సేవా ట్రస్టు సభ్యులు వేముల రాకేష్, ఈ రవికాంత్ రెడ్డి, హరి కున్నత్ ,ప్రదీప్ రెడ్డి, మాధవరావు, కరణ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల కెపి హెచ్బి కాలనీ 2వ రోడ్ లో శ్రీశ్రీశ్రీ షిర్డి సాయిబాబా దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ సాయి మణికంఠ భక్త సమాజం వారు నిర్వహించిన మొదటి రోజు అయ్యప్ప స్వాముల అన్న సమారాధన కార్యక్రమమునకు నిర్వాహకులు యల్ . రాజ, యల్. నాగేశ్వర్రావు ఆహ్వానం మెరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ అయ్యప్పస్వామికి జరిగిన ప్రతేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ "అన్నదానం అన్నది అత్యున్నతమైన దానం. భక్తి, సేవ, సమర్పణ ఈ మూడు మనిషిని దైవత్వం వైపు నడిపిస్తాయి. అయ్యప్ప స్వామి కృపతో అందరికీ శాంతి, సౌఖ్యం కలగాలని కోరుకుంటున్నానని, తెలిపి స్వాములతో కలిసి అన్న ప్రసాదాలు స్వీకరించారు . అనంతరం నిర్వహకులు ప్రేమకుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, దాసరి వెంకట్, పోలేబోయిన శ్రీనివాస్, వెంకట్ , మండల రమేష్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## హాక రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** యువత స్వయం కృషితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ అన్నారు. తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పోచారం గిరేందర్ రెడ్డి నూతన హాక రైతు సేవా కేంద్రాన్ని మండల కేంద్రములో ఏర్పాటు చేశారు. బుధవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మండల నాయకులతో కలిసి హాక రైతు సేవ కేంద్రాన్ని రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాక రైతు సేవ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధిలో రాణించాలని సూచించారు. ప్రభుత్వపరంగా హాక రైతు సేవ కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని ఈ సెంటర్ల ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలు ఎరువులను పొందవచ్చని ఎమ్మెల్యే తెలిపారు. మండల రైతులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు బాలాజీ సింగ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంజయ్య గుప్తా నాయకులు మోహన్ రెడ్డి, కాకి కృష్ణ, రవీందర్, యాదగిరి, పుట్టపాండు, మల్లేష్, గణేష్, రమేష్, కుమార్, ఆవంచ రాజు రెడ్డి స్థానిక నాయకులు ఉన్నారు.

## ఘనంగా అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు




**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీదు బండ మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ నివాసంలో వారి జన్మదిన వేడుకలు అభిమానుల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య పూలమాలలతో బ్యాండ్ బజాల హోరు తో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆటో యూనియన్ వారికి యూనిఫామ్ లు అందజేసిన అనిల్ కుమార్ యాదవ్. అనంతరం ఎం. అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నా జన్మదిన సందర్భంగా విచ్చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులకు, అధికారులకి, అనధికారుల కి, పాత్రికేయ మిత్రులకు, మహిళలకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వివిధ పార్టీల కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బండ్లగూడ జాగీర్ లో నిర్వహించే చట్ పూజకు ఎమ్మెల్యే ఆహ్వానం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఆహ్వాన పత్రిక అందించిన నిర్వాహకులు



**రాజేంద్రనగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ లో ఈనెల 27న జరగబోయే చట్ పూజ వేడుకల కోసం ఏర్పాటులో వేగంగా కొనసాగుతున్నాయి బీహార్, ఉత్తరప్రదేశ్ ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రతి ఏడాదిలాగే ఈసారి కూడా ఆధ్యాత్మిక ఉత్సాహంతో పూజ ను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి చట్ పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని పూజ కమిటీ నిర్వాహకులు, సభ్యులు ఆహ్వాన పత్రికను అందించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆహ్వానించారు. చట్ పూజా కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు సాగర్ గౌడ్, వినయ్ రెడ్డి, హరీష్ గౌడ్, చట్ పూజ కమిటీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చుక్కాపూర్ లో వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం



**తలకొండపల్లి అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో అర్హులైన పేదలకు 30ఇందిరమ్మ ఇండ్లు ఇటీవల మంజూరు కావడం జరిగింది. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సొంతింటి కల సహకారం అవుతుండడంతో లబ్ధిదారులందరూ ఎంతో ఆనందంగా తమ ఇంటి నిర్మాణాన్ని వేగవంతంగా చేపడుతున్నారు. గ్రామంలో ఇప్పటివరకు ఆరు ఇండ్లు స్లాబ్ వేసారు. బుధవారం మరో ఇంటికి స్లాబ్ నిర్మాణం చేసినట్లు గ్రామ మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య పేర్కొన్నారు. గ్రామంలోని కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు నాగోజు స్వప్న మల్లాచారి ఇంటి స్లాబ్ నిర్మాణం బుధవారం వేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీటీసి మాట్లాడుతూ గ్రామ ప్రజల తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో పేద ప్రజలు ఎంతో ఆనందంతో ఉన్నారని ప్రజలందరూ రాష్ట్ర ప్రభుత్వంకు,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దాసరి యాదయ్య,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజలింగం,కడారి పర్వతాలు యాదవ్,కాగుల కుమార్ యాదవ్,కోడుగంటి నరసింహ,నాగోజు వెంకటేశ్వర్లు,నాగోజు మల్లాచారి,నాగోజు రాఘవేందర్,నాగోజు మనిష్,మేస్త్రి లక్నమోని శ్రీను,రాములు,శ్రీను,వీరేష్ తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థికసాయం అందజేత



**తలకొండపల్లి అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన సప్పిడి పార్వతమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గత వారం రోజుల క్రితం మృతి చెందిం ది. ఇట్టి విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ మృతురాలి కుమారులు సప్పిడి శేఖర్,సందీప్‌లకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా బుధవారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ హైమావతి,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు,మాజీ వార్డ్ మెంబర్స్ పాండురంగయ్య,పోలే ఎల్లయ్య,బిద్దుల విష్ణు మన,పోలే యాదయ్య నాయకులు తోట శ్రీనివాస్,ఇమిడి అయిలయ్య,సప్పిడి హుస్సేన్,వరికుప్పల ఏదన్న,సప్పిడి రాములు,కానుగుల సత్యనారాయణ,ఎండి పైల్వాన్,ఎమ్మి మల్లయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజులలో ఈ ప్రయోగ శాల అద్భుతాలను సృష్టిస్తుంది..

### బోయినపల్లి తాడ్ బంద్ వద్ద ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగశాల ప్రారంభిస్తున్న బ్రిగేడియర్ రాజీవ్, సీఈఓ మధుకర్ నాయక్..

### సైన్స్ ప్రయోగశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ పాటశాలల విద్యార్థులు..






**బోయినపల్లి ,అక్టోబర్ .22 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు చేయూతనందిచడానికి అక్షయ విద్య ఫౌండేషన్ చేస్తున్న చేస్తున్న కృషి ఎనలేనిదని, రాబోయే రోజులలో సివి రామన్ సైన్స్ ప్రయోగ శాలలో అద్భుతాలు జరుగుతాయని కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ అన్నారు. సికింద్రాబాద్ తాడ్ బంద్ మూలా మలుపులో వున్నా పాత పాటశాల భవనం లో సాంకేతిక విద్య ప్రపంచంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అక్షయ విద్య స్వచ్ఛంద సంస్థ సహకారంతో సివి రామన్ సైన్స్ ప్రయోగ శాలను అత్యాధునిక హంగుల తో ఏర్పాటు చేశారు బుధవారం జరిగిన ఈ సైన్స్ ప్రయోగ శాల ప్రారంభోత్సవానికి కంటోన్మెంట్ బ్రిగేడియర్ రాజీవ్, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా అధునాతన సాంకేతికతతో ఏర్పాటుచేసిన సైన్స్ ప్రయోగశాలలను వారు పరిశీలించారు. అనంతరం అక్షయ విద్య ఫౌండేషన్ ప్రతినిధులు వారిని సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో కంటోన్మెంట్ బ్రిగేడియర్ రాజీవ్ మాట్లాడుతూ .. శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనాన్ని పునరుద్ధరించి మరమ్మత్తులు చేసి తరగతి గదులను సైన్స్ ప్రయోగశాలగా,అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే సాధనాలను పొందుపరిచడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులే భావి భారత భవిష్యత్తు తారలుగా వెలుగొందేందుకు ఇలాంటి సైన్స్ ప్రయోగశాలలో ఎంతగానో తోడ్పడతాయని అన్నారు. అక్షయ విద్యా ఫౌండేషన్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి ప్రయోగశాలలు అందుబాటులోకి తీసుకు రావడం అభినందనీయమని,ఇప్పటికీ రాష్ట్రంలో 140 కేంద్రాలను ఏర్పాటుచేసిన వారి కృషిని కొనియాడారు.. ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా 2027 కల్లా మూడవ ఆర్థిక శక్తిగా భారత్ ఎదగనుందని, ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరనున్నట్లు వెల్లడించారు. అనంతరం కంటోన్మెంట్ సీఈవో మధుకర్ నాయక్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారికి ఈ సైన్సు ప్రయోగశాల ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో ప్రయోగశాలలో సైన్స్ నేర్చుకుంటెనే మరింత అవగాహన పెరుగుతుందని, అందుకు అక్షయ విద్య సంస్థ చేస్తున్న కృషి ఎంతో గొప్పది అని అన్నారు , రాబోయే రోజులలో ఈ ప్రయోగ శాలలో విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారని ఆయన అన్నారు కార్యక్రమం లో కంటోంమ్నెట్ బోర్డు కు నూతనంగా సీఈఓ గ బాధ్యతలు స్వీకరించనున్న అరవింద్ ద్వివేది , జాయింట్ సీఈఓ ఆషిఖ్ హుస్సేన్ , అక్షయ విద్య ఫౌండేషన్ ఛైర్మెన్ వివేకానంద , వైస్ ఛైర్మెన్ ప్రసాద్ సభ్యులు జనార్దన్ , సురేష్ రెడ్డి , తదితరులు పాల్గున్నారు .

# గోపాల్ నగర్ లో ఉన్న పది ఎకరాల భూమి కోసం 20 సంవత్సరాలుగా హైకోర్టుతో పోరాడిన స్థానికులు

### స్థానికులకే చెందుతుందని హైకోర్టు సంచలన తీర్పు
### రియల్ ఎస్టేట్ వ్యాపారులు డెవలప్మెంట్ కు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నారు
### ప్రభుత్వపరంగా సమస్యలు ఉన్నాయి అవి మేము చూసుకుంటాం అగ్రిమెంట్లు చేయండి అంటున్న దళారులు
### ఇంటి నిర్మాణ అనుమతులను వెంటనే ఇచ్చేలా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు గోపాల్ నగర్ కాలనీ వాసులు మోర



**కూకట్ పల్లి, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల గోపాల్ నగర్ యుఎల్సీ ప్లాట్స్ యజమానులకు న్యాయం చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని బుధవారం కలిసి వినతి పత్రం అందించారు. ఈ వినతి పత్రంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ గోపాల్ నగర్ కు చెందిన కాలనీవాసులు సుమారు పది ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ (యు ఎల్ సీ) కింద డిక్లేర్ చేసి అందులోని ప్లాట్లను ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ నిర్మాణాలను అడ్డుకుంది. దీంతో దాదాపు ఇరవై ఏళ్లుగా కోర్ట్ కేసుల తరువాత హై కోర్టు ప్రభుత్వ యు ఎల్ సి నోటిఫికేషన్ ఉత్తర్వులను రద్దు చేసి ప్లాట్ యజమానులకు అనుకూలంగా ఉత్తర్వులను జారీచేసింది. అయితే ఇంకా ప్రభుత్వ పరంగా మాకు ఎలాంటి అనుమతులు రాలేదు. కనీసం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ను కూడా పునరుద్ధరించలేదు. అయితే ఇదే అదనుగా భావించిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పొలిటికల్ లీడర్లు, కొంతమంది దళారులు మా ప్లాట్ల యజమానులను ప్రలోభ పెడుతూ గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కంపెనీ పేరుతో యు ఎల్ సి సంబంధిత సమస్యలను తామే పరిష్కరిస్తామని తమకు డెవలప్మెంట్ అగ్రిమెంట్లు చేయాలని ఒత్తిడి తీసుకువచ్చి ఇప్పటికే కొందరి వద్ద అగ్రిమెంట్లు కూడా చేసుకున్నారు. తక్కువ పర్సంటేజ్ ఇస్తూ ప్రభుత్వ పరంగా చాలా సమస్యలు ఉన్నాయి అవన్నీ మేమే చూసుకుంటాము అంటూ నమ్మిస్తూ అగ్రిమెంట్లను చేసుకుంటున్నారు. దాదాపు ఇరవై ఏళ్ల సుధీర్ఘ పోరాటం తరువాత మళ్లీ మా ఇళ్ల స్థలాలను వేరే వ్యక్తులకు అప్పగించడం ఇష్టం లేక మా స్థలంలో మేమే ఇళ్లను నిర్మించుకోవాలనే ఉద్దేశంతో ఉన్న మేమందరం మీ సహకారాన్ని కోరుకుంటున్నాం. మా ఇళ్ల స్థలాల్లో ప్రభుత్వ పరంగా సమస్యలు లేకుండా చూసి మాకు ఇంటి నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్ల పరంగా సమస్యలు లేకుండా చూడగలరని కోరుతున్నాము. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వంతో మాటలాడి మీ అందరికీ సహకరిస్తాను అని ఎవరి బెదిరింపులకు లొంగకుండా తక్కువ పర్సంటేజీకి మీ ప్లాట్స్ ను అగ్రిమెంట్ చేసుకుని మోసపోకుండా మీ ఇళ్లను మీరే కట్టుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్లాట్ ఓనర్స్ మురళి, వెంకటరెడ్డి, రవి వర్మ, హనుమంతరావు, అనిల్, వెంకటేశ్, గోపాల్ నగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యులు ధర్మారావు, సూరిబాబు, దొరబాబు, సురేష్ వర్మ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తుల్జాభవాని మాత దేవాలయం మహోత్సవాల వాల్‌పోస్టర్ విడుదల

**తలకొండపల్లి/కడ్తాల్ అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కానుగుభాయి తండా గ్రామంలోని శ్రీ తుల్జాభవాని మాత దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు ఈ నెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఘనంగా జరగబోతున్న సందర్భంగా మహోత్సవాల వాల్‌పోస్టర్‌ను బుధవారం విడుదల చేయడం జరిగింది. ఈ మహోత్సవాల సందర్భంగా విగ్రహ ప్రతిష్టతో పాటు ప్రతిరోజూ అన్నదానం మరియు భక్తి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి భీఖ్యా నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్,మండల సేవాదళ్ అధ్యక్షులు లక్ష్మయ్య,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ నాయకులు మాలే మల్లేష్,సత్యం యాదవ్,యాదయ్య,శంకర్,వడ్డె రాజు,రవీందర్,పత్య నాయక్,జంగయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల సంస్కృతి సాంప్రదాయాలను చాటే పండుగ సదర్ పండుగ

- మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డి
- మైలార్దేవుపల్లిలో ఘనంగా సదర్ సమ్మేళన ఉత్సవాలు

పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** యాదవుల సంస్కృతి సాంప్రదాయాలను చాటే పండుగ సదర్ పండుగ అని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పోరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మైలార్దేవ్‌పల్లి గ్రామంలో అఖిల బారత్ యాదవ్ సంఘం అధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన ఉత్సవాలలో ముఖ్యాతిథిగా హాజరైన డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి సదరు ఉత్సవాలలోని దున్నపోతులకు పూజలు చేసి సదర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి పశువులను ప్రేమిస్తూ దైవంగా భావించి జరిపి ఉత్సవమే సదర్ పండుగలు బాగమని, దున్న రాజులను అలంకరించి పూజించి చేసే కోలాహలంలో యాదవుల సోదరులకు దీపావళి అనంతరం జరిపి ఒక గొప్ప పండుగని అన్నారు. ప్రతి ఏటా ఇంకా వైభవంగా జరుపుకోవాలని కోరుకుంటూ శ్రీకృష్ణుని, లక్ష్మీమాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని కోరుకుంటూ ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మైలార్దేవుపల్లి అఖిల భారత యాదవ సంఘం కమిటీకి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు మరొకసారి కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యాదవ్ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జంట జలాశయాలకు.. మరోసారి పెరిగిన వరద


**హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాల నుండి నీటి విడుదల**

**గండిపేట జలాశయం నుండి 2 గేట్లు, 2 ఫీట్లు పైకి ఎత్తి నీటి విడుదల**

**జలాశయానికి 100 క్యూసెక్కు ఇన్ఫ్లో రాగా, అవుట్ లో 460 క్యూసెక్కులు**

**హిమాయత్ సాగర్ జలాశయం నుండి 2 గేట్లు, 3 ఫీట్లు పైకి ఎత్తి దిగువకు నీటి విడుదల**

**జలాశయానికి 600 క్యూసెక్కులు ఇన్ఫ్లో రాగా, అవుట్ ఫ్లో 1,365 క్యూసెక్కులు**





**రాజేంద్రనగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** మూసి పరివాహక ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు.

మళ్లీ జంట జలాశయాలు హిమాయత్ సాగర్, గండిపేట జలాశయాలకు వరద ఉధృతి పెరగడంతో మరోసారి జలాశయాల గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.

గండిపేట (ఉస్మాన్ సాగర్) జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1790 పీట్లు, ప్రస్తుత నీటిమట్టం 1789.80కి చేరింది దీంతో గండిపేట జలాశయం 2 గేట్లను, 2 ఫీట్ల మీద పైకి ఎత్తి 460 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 ఫీట్లు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1763.35 ఫీట్లు, దీంతో జలమండలి అధికారులు 2 గేట్లను, 3 పీట్ల మీద పైకి ఎత్తి 1365 క్యూసెక్కుల నీటిని మూసి లోకి విడుదల చేశారు. దీంతో మూసి దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ వరద పెరిగే ప్రమాదం ఉన్నందున జలమండలి గేట్లను మరింత తెరిచే అవకాశం ఉన్నందున మూసి పరివాహక ప్రాంతాలకు దూరంగా ఉండాలని జలమండలి, రెవెన్యూ అధికారులు సూచించారు.

## మాదాపూర్ లో సదర్ కార్యక్రమంలో పాల్గొన్న మారబోయిన రవి యాదవ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** దీపావళి పండుగ సందర్భంగా మాదాపూర్ డివిషన్లో నిర్వహించిన సదర్ ఉత్సవానికి హాజరైన మారబోయిన రవి యాదవ్. బుధవారం శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ లోని ఎర్రగుడ్ల మల్లేష్ యాదవ్,అనిల్ యాదవ్ ఎస్ కే వై టీం ఆధ్వర్యంలో నిర్వహించిన యాదవ సదర్ సమ్మేళనం కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో సాయి నందన్ ముదిరాజ్, పవన్, వెంకట్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ప్రేమ్,శ్రీకాంత్ యాదవ్,వెంకట్, స్థానిక యాదవ సంఘ సభ్యులు,సామాజిక నాయకులు,పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సైబరాబాద్ సిపిఓ దగ్గర మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది

- 653 యూనిట్ల రక్త సేకరణ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారంలో భాగంగా, సైబరాబాద్ పోలీసులు, ఎస్ సి ఎస్ సి (సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్)తో కలిసి, అక్టోబర్ 22, 2025న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేయండి, ప్రాణాలను కాపాడండి అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమాన్ని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, మెడికవర్ హాస్పిటల్స్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించారు. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీఎస్,రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు రక్తదానం చేశారు. మేడ్చల్ డిసిపి ఎన్.కోటి రెడ్డి, ఐపీఎస్,ఇతరులు రక్తదానం చేయడం ద్వారా డ్రైవ్‌లో పాల్గొన్నారు. సీపీ మొహంతి రక్తదానం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు,ముఖ్యంగా తలసేమియా, రక్త క్యాన్సర్, హిమోఫిలియా వంటి పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు ప్రమాద బాధితులకు. ఈ గొప్ప కార్యక్రమానికి మద్దతు ఇచ్చినందుకు పాల్గొన్న వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం 653 యూనిట్ల రక్తాన్ని సేకరించి, దాతలందరికీ ప్రశంసా పత్రాలు అందించారు. ఈ శిబిరంలో మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి,ఐపీఎస్,ఎస్బీ డీసీపీ సాయిశ్రీ, డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కర్ణం, సీఏఆర్ హెచ్‌క్యూటీఆర్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెచ్‌క్యూటీఆర్ ఏడీసీపీ షమీర్,సీఏఆర్ హెచ్‌క్యూటీఆర్ సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతరావు,సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతరావు,సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంత్ రావు,సీఏఆర్ సీహెచ్‌టీసీ ఇన్‌స్పెక్ట్స్,సీఏఆర్ సీఎస్‌వోలు, సీఏఆర్ సీఎస్‌వోలు,సీఏఆర్ సీఎస్‌వోలు,సీఏఆర్ సీఎస–వోలు చురుకుగా పాల్గొన్నారు. ఎస్ఐ, ఎస్ సి ఎస్ సి వాలంటీర్లు,వైద్యులు,మంత్రివర్గ సిబ్బంది పౌరులు,తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి



**చేవెళ్ల అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):** గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి అధ్యక్షతన భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి పాల్గొని మాట్లాడుతూ... చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని 75 వ సర్వే నెంబర్ లో 44 నెలలుగా ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఇళ్ల పట్టాల కోసం భూ పోరాటం నిర్వహిస్తున్నారని తెలిపారు. గుడిసెలు వేసుకున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు మంచినీరు కరెంటు కల్పించాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే పేదవాళ్లు వారి ఓట్లు గుర్తుకు వస్తాయని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిరుపేదల కోసం ఆలోచించి భూ పోరాట కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని లేనిచో ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, ఇన్ సబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, బాబురావు, ఎలీషా, యాదగిరి పాపయ్య పెంటయ్య, లలిత, భాగ్యమ్మ, వెంకటమ్మ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయినపల్లిలో కన్నుల పండుగగా సదర్ ఉత్సవాలు...



**బోయినపల్లి, అక్టోబర్ 21 (ప్రజా జ్యోతి):** విభిన్న అలంకరణలతో అందంగా ముస్తాబైన దున్నలు... డప్పుల దరువులకు లయబద్ధంగా నృత్యాలు... తీన్మార్ డ్యాన్సతో సందడి చేస్తూ ఓల్డ్ బోయినపల్లి మంగళవారం రాత్రి బుధవారం తెల్లవారుజాము వరకు సదర్ ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. ఓల్డ్ బోయినపల్లి యాదవుల సంఘం, టిప్పు యాదవ్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు ఆద్యంతం ఉత్సాహంగా కొనసాగాయి. ప్రతి ఏటా మాదిరిగానే యాదవుల కులదైవమైన శ్రీకృష్ణునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలకు చెందిన దున్నపోతులను సర్వాంగ సుందరంగా అలంకరించి విన్యాసాలు చేయించారు. డప్పుల దరువులకు అనుగుణంగా దున్నలు లయబద్ధంగా నృత్యాలు చేస్తుండగా యాదవ యువతులు, యువకులు తీన్మార్ డ్యాన్సులతో సందడి చేశారు. ప్రాంత ప్రజలు, యాదవ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదర్ ఉత్సవాలను తిలకించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ గౌడ్, కర్రె జంగయ్య, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, టింకు గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

## ప్రైవేటు స్కూల్ బస్సులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

### - టి.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్



**తలకొండపల్లి అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను తరలించే బస్సులను సరైన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా నడుపుతున్నాయని, ఇది విద్యార్థుల ప్రాణాలకు ముప్పు అని తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టి.ఎస్.ఎస్.ఓ) రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రోడ్ ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారులు ప్రైవేట్ స్కూల్ బస్సులపై తక్షణ తనిఖీలు నిర్వహిం చి, ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే స్కూల్ మేనేజ్‌మెంట్‌లను కఠినంగా శిక్షించాలని కోరారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయ ాణించే బస్సుల స్థితిగతులు తెలుసుకోవాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. "విద్యార్థుల భద్రతకు సంబం ధించిన విషయాల్లో ఎటువంటి రాజీ ఉండరాదు" అని మీసాల లక్ష్మీనివాస్ స్పష్టం చేశారు.

## హైతాబాద్ గ్రామంలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్, ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**షాబాద్ అక్టోబం 22(ప్రజా జ్యోతి)** షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య , రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్, ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, తహశీల్దార్ అన్వర్, డీ ఈ విజయ్ కుమార్, ఆశాజ్యోతి ,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సంజీవరెడ్డి, నరసింహులు, శ్రీరామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు వెంకట్ రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు ఖజామియా పటేల్, జనార్దన్ రెడ్డి ,శ్రీనివాస్ గౌడ్, బోకుల లింగం, శేఖర్ రెడ్డి, రవీందర్ నాయక్ ,నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎండి జహంగీర్, శేఖర్, శ్రీనివాస్, జంగయ్య, ఎండి. బురాన్, సుభాష్‌రెడ్డి, కిషోర్ నాయక్ ,రఫీక్, చంద్రారెడ్డి, యాదయ్య, రవి ,వెంకట్ రెడ్డి, రాఘవేందర్, కృష్ణ, గౌస్ ,గౌస్ పాషా, కావలి శ్రీరాములు, ఆకుల కృష్ణ, కుమ్మరి బాలయ్య, సత్తయ్య, దేవ్లా నాయక్, శ్రీధర్, లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# తెలుగు జనమాధ్యమాలు జనమాధ్యమాల్లో తెలుగు పుస్తకావిష్కరణ సభ




**ఖైరతాబాద్ అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)** ఐ.ఐ.ఎం.సి. డిగ్రీ,పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) తెలుగు శాఖ ఆధ్వర్యంలో చల్లా సోమ్ రాజ్ రామ్ సమావేశ మందిరం వేదికగా బుధ వారం మధ్యాహ్నం ప్రముఖ రచయిత, ఆకాశవాణి పూర్వ సంచాలకులు డా. నాగసూరి వేణుగోపాల్ రచించిన తెలుగు జనమాధ్యమాలు జనమాధ్యమాల్లో తెలుగు పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐఐఎంసి కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు రామకృష్ణ ఇరుకుల్ల ప్రారంభించారు. అనంతరం ఆయన పుస్తకావిష్కరణ ఆవశ్యకతను వివరిస్తూ ఈ పుస్తకం డిగ్రీ మొదటి, చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న తెలుగు విద్యార్థులకు పరిశీలనా గ్రంథంగా ఉపయోగ పడుతుందని తెలుపుతూ ఆహుతులను వేదికపైకి సాధారంగా ఆహ్వానం పలికారు. అనంతరం ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వ్యవహరించిన కళాశాల ప్రాచార్యులు కూర రఘువీర్ మాట్లాడుతూ పుస్తక రచయిత రచించిన వివిధ పుస్తకాలు గాంధీజీ గురించి తెలుగులో ఎవరు రాయని పుస్తకాల గురించి తెలియజేశారు. అనంతరం గౌరవ అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి రచయిత ఐ.ఏ.ఎస్. ఆఫీసర్(రిటైర్డ్) డా. విద్యాసాగర్ అంగళకుర్తి నాగసూ రి పుస్తకాన్ని ఆవిష్కరించి తొలి ప్రతిని సాహితీవేత్త, ఐ.ఐ.ఎం.సి. కళాశాల చైర్మన్ ఆచార్య వంగపల్లి విశ్వనాథంకు అందజేశారు. డా. విద్యాసాగర్ మాట్లాడుతూ నాగసూరి రచించిన తెలుగు జనమాధ్యమాలు జనమాధ్యమాల్లో తెలుగు పుస్తకం ఎంతో విలువైన సమాచారాన్ని ఇస్తుందని తెలుపుతూ వారు రాసిన పుస్తకాలలోని ఎన్నో విషయాలను తెలియజేశారు. గ్రంథ రచయిత డా. నాగసూరి వేణుగోపాల్ స్పందిస్తూ ఈ రోజు ఆవిష్కరించిన పుస్తకాన్ని ఆచార్య వంగపల్లి విశ్వనాథంకు అంకితం ఇచ్చారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య సూర్యాధనుంజయ్ ఈ పుస్తకానికి ఎంతో అర్థవంతంగా ముందుమాటను రాశారని తెలియజేస్తూ తెలుగు జన మాధ్యమాల ప్రాముఖ్యతను తెలియజేశారు. గ్రంథ అంకిత గ్రహీత విశ్వనాథం మాట్లాడుతూ గ్రంథ రచయిత వ్యక్తిత్వం గురించి ఈ పుస్తకం పత్రికా విలేఖరులకు, మీడియ ా ప్రతినిధులకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం ప్రముఖ కవి తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షులు డా. నాళేశ్వరం శంకరం తెలుగు జనమాధ్య మాలు జనమాధ్యమాల్లో తెలుగు పుస్తకాన్ని సమీక్షిస్తూ ఈ పుస్తకాన్ని రచయిత రెండు భాగాలు చేస్తూ రాశారని మొదటి భాగం తెలుగు జన మాధ్యమాలు అని ఇందులో 7 వ్యాసాలు, రెండవ భాగం జన మాధ్యమాల్లో తెలుగు ఇందులో ఇరవై ఒక్క వ్యాసాలు ఉన్నాయన్నారు. ఈ అన్ని వ్యాసాల్లో పత్రికా రంగానికి, మీడియా రంగానికి సంబంధించిన ఎన్నో విషయాలను విపులంగా చర్చించారని సమీక్షించారు. అనంతరం గ్రంథ రచయిత ఈనాటి అతిథులకు పుస్తక సత్కారంచేశారు. అనంతరం ఎన్. మాధవి వందన సమర్పణ చేస్తూ సభను ముగించారు. ఈ కార్యక్రమంలో ఐఐఎంసి కళాశాల డీన్ లు డా. తిరుమ లరావు, డా. సంతోషి, కళాశాల వివిధ శాఖల అధ్యక్షులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, సాహితీ ప్రముఖులు, సాహిత్య అభిమానులు, కళాశాల తెలుగు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో 303 కోట్ల నిధులతో అభివృద్ధి

### - చరిత్రలో నిలిచిపోయిన కంటోన్మెంట్‌ను అభివృద్ధి చేస్తాం

### - నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ వెల్లడి





**సికింద్రాబాద్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు లో ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ అధికారుల అధ్యక్షతన సమావేశం జరగడం సంతోషకరం అని నామినేటెడ్ సభ్యురాలు భానుకా మల్లికార్జున్ తెలిపారు. నియోజకవర్గంలో మురుగు కాలువలు, వర్షపు నీటి ప్రవాహ కాలువల నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డ్ ను చరిత్రలో నిలిచిపోయిన అభివృద్ధి చేస్తామని తెలిపారు. "కంటోన్మెంట్ పరిధిలో వర్షపు నీటి కాలువల నిర్మాణం కోసం మహానగర అభివృద్ధి సంస్థ, నీటి సరఫరా మండలి, నగర పాలక సంస్థ, కంటోన్మెంట్ అధికారులు కలిసి చర్చించడం ఆనందకరమైన విషయం అని అన్నారు. అయితే పలు ప్రాంతాల్లో పనులు మధ్యలోనే ఆగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యేకంగా హర్షవర్ధన్ కాలనీ, కల్యాణీ థియేటర్ పరిసరాలు, పృథ్వీ ఎన్‌క్లేవ్, దుబాయ్ గేట్ ప్రాంతాల్లో పనులు నిలిచిపోవడంతో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కాలనీలు నీటిలో మునిగిపోతున్నాయని సంబంధించిన అధికారులకు ఆమె వివరించారు. సీతారాంపురం పరిధిలోని సుమారు ఇరవై కాలనీలు 3 నుండి 4 అడుగుల నీటిలో ఇబ్బందులు పడుతున్నాయని, ఇది గత ఇరవై ఐదు సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్య అని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం మూడువందల మూడు కోట్ల రూపాయలు మంజూరు చేసినందున, అందులో నుంచి తగిన నిధులు కేటాయించి వచ్చే ఎండాకాలం లోపు పనులు పూర్తిచేయాలి ఆదేశించారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలకు కొంత ఉపశమనం లభిస్తుంది" అని ఆమె కోరారు. అలాగే ఈ పనుల్లో కంటోన్మెంట్ శానిటరీ విభాగపు సిబ్బందిని కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. వారికి ప్రదేశ పరిజ్ఞానం ఉన్నందున ఎక్కడ సమస్యలు ఉన్నాయో, ఎక్కడ కాలువలు అనుసంధానం చేయాలో వారికి స్పష్టంగా తెలుసు" అని పేర్కొన్నారు. ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో ప్రజల కష్టాలు తగ్గి కంటోన్మెంట్ పరిసరాలు పరిశుభ్రంగా మారుతాయని బానుక నర్మద మల్లిఖార్జున్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రకాశాలకన్నా ఎక్కువైన దీపావళి ఉత్సవం

**సోమాజిగూడ, అక్టోబర్22(ప్రజాజ్యోతి) :** భారతదేశం ఈ దీపావళికి షాపింగ్ మాల్స్ కేవలం దీపాలు, షాపింగ్, ఉత్సాహంతో కాకుండా "ఆనంద ప్రతిబింబాలు "రిఫ్లెక్షన్ అఫ్ జాయ్" అనే డిజిటల్ ప్రచారం ద్వారా భారతదేశాన్ని కలిసి సంబరాలు జరుపుకోవాలని ఇనార్బిట్ ఆహ్వానిస్తోందన్నారు. ఈ సందర్భంగా సోమాజిగూడ లో విడుదల చేసిన ఓ ప్రకటన ద్వారా వారు మాట్లాడుతూ 2004లో మొదటి మాల్ ప్రారంభించినప్పటి నుండి, కేవలం షాపింగ్ స్థలం మాత్రమే కాకుండా ప్రజల జీవితాల్లో భాగమైందన్నారు. ఈ అందమైన నిరంతర అనుబంధమే "రిఫ్లెక్షన్ అఫ్ జాయ్" యొక్క హృదయం. ఈ ప్రచారం, ఇది కేవలం షాపింగ్ గురించి కాదుబీ ఇది 'సంబంధం' గురించి ం ఒకే సమాజంలో భాగమై, కలిసి ఎదిగి, కలిసి సంబరాలు జరుపుకోవడం గురించి. ఈ రెండు దశాబ్దాల్లో ఇన్‌ఆర్బిట్ అనేక వ్యక్తిగత కథల, నవ్వుల, కుటుంబ సంప్రదాయాల వేదికగా మారిందన్నారు. "రిఫ్లెక్షన్ అఫ్ జాయ్" ద్వారా మేము ఆ భావోద్వేగ అనుబంధాన్ని, ఆ చిరునవ్వులను, ఆ జ్ఞాపకాలను స్మరించుకోవాలనుకున్నాం. ఇది మా వినియోగదారులతో ఉన్న బంధానికి హృదయపూర్వక నివాళి," అన్నారు. ఈ ప్రచార రూపొందన ఎప్పుడూ భావోద్వేగాలను జీవంగా మార్చే స్థలమే. "రిఫ్లెక్షన్ అఫ్ జాయ్" ద్వారా మేము దీపావళి కేవలం దీపాల పండుగ మాత్రమే కాకుండా జ్ఞాపకాలను పునర్జీవింపజేసే, వాటిని పంచుకునే ఉత్సవమని చూపించాలని అనుకున్నాం. మాల్‌లో ఏర్పాటు చేసిన కళాత్మక ఇన్‌స్టాలేషన్లు, యాక్టివేషన్లు ఆ ఉత్సాహాన్ని ప్రత్యక్షంగా అనుభూతి చెందించేలా రూపొందించబడ్డాయి," అన్నారు.

# ఎట్టి పరిస్థితుల్లో 'భూములివ్వం' తెగేసి చెప్పిన రైతులు

- మరో మారు భూ సేకరణకు సిద్ధమైన అధికారులు
- మొండిగౌరెల్లిలో భూ సేకరణకై అభిప్రాయ సేకరణ సభ
- రైతులతో సమావేశం నిర్వహించిన ఆర్డిఓ, తహసిల్దార్
- 'ఆర్డిఓ గో బ్యాక్' అంటూ పెద్ద ఎత్తున రైతుల నినాదాలు
- భూములు లాక్కుంటే రైతుల జీవనోపాధి ఏం కావాలి.?





**యాచారం, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** పేద రైతులంతా భూములు ఇచ్చేది లేదని ఇదివరకే చెప్పినా భూ సేకరణ కోసం మళ్ళీ మరో మారు అధికారులు సిద్ధమయ్యారు. ఆర్డీవో, రెవెన్యూ అధికారులు, గో బ్యాక్ అంటూ రైతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున నినదించారు. పోలీసుల బందోబస్తు నడుమ మొండిగౌరెల్లిలో పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం 19, 68, 127 సర్వే నెంబర్లలో 821.11 ఎకరాల పట్టా, అసైన్మెంట్ భూసేకరణ కోసం ఆర్డీవో అనంతరెడ్డి, తహసిల్దార్ అయ్యప్ప.. రైతులు, గ్రామస్తులతో కలిసి భూ సేకరణకై అభిప్రాయ సేకరణ సభ నిర్వహించారు. భూ సేకరణకై అధికారులు గ్రామానికి రావద్దని రైతులు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇంతకుముందే రైతులంతా ఆందోళన చేపట్టి భూములు ఇచ్చే ప్రసక్తే లేదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పారిశ్రామిక పార్కు కోసం గ్రామంలో ఉన్న భూముల్ని ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చేది లేదని కరాకండిగా చెబుతూనే రైతులంతా గ్రామస్తులంతా మూకుమ్మడిగా సభను బహిష్కరిస్తున్నామని తెగేసి చెప్పారు. ఏళ్ల తరబడిగా గ్రామంలో ఉన్న భూములను సాగు చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నామని అర్ధాంతరంగా ఇప్పుడు భూములు సేకరిస్తామని చెప్పడం రైతుల పొట్ట కొట్టడమే అన్నారు. అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వెనుకబడిన వారే ఉన్నారని రైతులంతా చెప్పారు. భూసేకరణ కోసం ఈ ఏడాది మార్చి 16న కలెక్టర్ జారీ చేసిన నోటిఫికేషన్ కూడా రద్దు చేయాలని ఇదివరకే డిమాండ్ చేసినట్లు రైతులు స్పష్టం చేశారు. ఉన్నఫళంగా భూములను లాక్కుంటే బతకడం ఎలాగని రైతులు మండిపడుతూ అధికారుల్ని నిలదీశారు. దీంతో చేసేది ఏమీ లేక అధికారులు సభ నుంచి వెనుతిరిగారు. సభలో మాజీ సర్పంచ్ బండిమీద కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ మేకల యాదగిరిరెడ్డి, మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్, నాయకులు మర్పల్లి అంజయ్య, దళిత సంఘాల నాయకులు గొడ్కండ్ల ప్రవీణ్, పలువురు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేట్‌బషీరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కాపాడిన హైడ్రా

**-38 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ కంచె నిర్మాణం**





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)** మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం పేట్‌బషీరాబాద్‌లో జర్నలిస్టులకు కేటాయించిన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. సర్వే నంబరు 25/2 లోని 38 ఎకరాల భూమి చుట్టూ బుధవారం ఫెన్సింగ్ వేసింది. గతంలో భూమిని జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ మ్యూచ్యువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ (న్ జె ఎం ఎ సి హెచ్ స్)కి రాష్ట్ర ప్రభుత్వం 2008లో కేటాయించింది. ఈ భూమిని జర్నలిస్టులకు కేటాయిస్తూ హెచ్ ఎం డీ ఏ కస్టడీలో ప్రభుత్వం ఉంచిన విషయం విధితమే. అయితే ఈ కేటాయింపులపై కొంతమంది కోర్టుకెళ్లడంతో అక్కడ జర్నలిస్టులకు ప్లాట్ల పంపిణీ జరగలేదు. కోర్టులో వివాదం ఉంటుండగానే.. మరోవైపు అక్కడ ఆక్రమణలు జరుగుతున్నాయని హైడ్రాకు జె న్ జె ఎం ఎ సి హెచ్ స్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై అక్కడ రెవెన్యూ, హెచ్ ఎండీఏ అధికారులు కూడా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు రెవెన్యూ, మున్సిపల్, హెచ్ ఎండీఏ అధికారులతో కలిసి హైడ్రా క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. ఆక్రమణలు జరిగినట్టు నిర్ధారించుకుంది. ఇప్పటికే కొంతమంది ఇళ్లు కట్టుకుని ఉండగా.. వాటి జోలికి పోకుండా ఇంకా ఖాళీగా ఉన్న భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసింది. ఈ విషయమై కొంతమంది అభ్యంతరాలు వ్యక్తం చేయగా.. కోర్టు తీర్పు ప్రకారం ఆ స్థలం కేటాయింపులు జరుగుతాయి.. ఈ లోగా అక్రమణలు జరగకుండా ప్రభుత్వ భూమిని కాపాడుతున్నట్టు హైడ్రా స్పష్టం చేసింది. అలాగే అక్కడ ఇల్లు కట్టుకుని నివాసం ఉంటున్న వారితో త్వరలోనే సమావేశాన్ని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో రికార్డులను పరిశీలిస్తామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చెప్పారు. ఈ సమావేశంలో హైడ్రా, రెవెన్యూ, హెచ్ ఎండీఏ, మున్సిపల్ అధికారులు కూడా ఉంటారని తెలిపారు.

# ర్యాగింగ్‌పై కఠిన చర్యలు తప్పవు ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి. బాలస్వామి హెచ్చరిక

**- మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉంది**

**- గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థులకు సందేశం**








**సికింద్రాబాద్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి):** గాంధీ మెడికల్ కాలేజీలో ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బి. బాలస్వామి, ఐపీఎస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందిని అన్నారు. ఈ మెడికల్ కాలేజీలో ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గాంధీ మెడికల్ కాలేజీలో జరిగిన సమావేశంలో మొదటి సంవత్సరం విద్యార్థులను ఉద్దేశించి డీసీపీ ప్రసంగించారు విద్యార్థులు కష్టపడి సంపాదించిన మెడికల్ సీటు ఎంతో విలువైనదని, దానిని సద్వినియోగం చేసుకుని మంచి వైద్యులుగా ఎదగాలని సూచించారు. డాక్టర్ వృత్తిలో పేషెంట్లను సానుభూతితో చూసి సేవ చేయడం మీ ప్రధాన బాధ్యత. సీనియర్లతో స్నేహపూర్వకంగా ఉండటం మంచిదే కానీ, ఎవరైనా ర్యాగింగ్ చేయడం లేదా ఇబ్బంది పెట్టడం జరిగితే వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీ, ప్రిన్సిపల్ లేదా పోలీస్ శాఖను సంప్రదించాలి అని విద్యార్థులకు సూచించారు. అలాగే, ఎవరైనా మానసికంగా లేదా శారీరకంగా ఇబ్బంది పెడితే వెంటనే అడ్మినిస్ట్రేషన్ లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 100 కు కాల్ చేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులలో "సూసైడ్ వంటి తీవ్ర చర్యలకు పాల్పడరాదు అని వారికి తెలిపారు . ర్యాగింగ్‌కి పాల్పడిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం వల్ల మీ భవిష్యత్తు అంధకారం అవుతుందని హెచ్చరించారు . వారిని కాలేజీ నుండి బహిష్కరించడమే కాకుండా, ఇతర విద్యాసంస్థల్లో ప్రవేశం కూడా నిరాకరించబడుతుంది అని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్, 1997 (%వావ%.3) ప్రకారం విద్యాసంస్థల్లోపల గాని, బయట గాని ర్యాగింగ్ పూర్తిగా నిషేధించబడిందని ఆయన గుర్తుచేశారు. అదే సమయంలో డ్రగ్స్ వాడిన కలిగి ఉండటం లేదా ఇతరులకు సరఫరా చేయడం చట్ట విరుద్ధం, ఇది మీ భవిష్యత్తును నాశనం చేస్తుంది" అని చెప్పారు. ఈ %ఎ%కార్యక్రమంలో గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఇందిర , గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి , అర్ ఎం ఓ-1 డాక్టర్ శేషాద్రి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావు , చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, ఇన్స్పెక్టర్ అనుదీప్ పాల్గొన్నారు.

# స్వామియే శరణం అయ్యప్ప

**శరణం అంటూ వచ్చే ప్రతి ఒక్కరినీ రక్షించే దైవం**

**హరిహసుత అయ్యప్ప**



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)** మాన్య శ్రీ అరుణ్ గురు స్వామి, ముఖ్య అతిథిగా ,శ్రీనివాస్ నగర్ ధర్మశాస్త్ర దేవాలయ చైర్మన్ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి (గురుస్వామి), మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , ధర్మశాస్త్ర దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి (లాలు స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రకుమార్ దేవ్, ఉంగరాల శ్రీనివాస్ స్వామి, సతీష్, హరి,. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ లో శ్రీనివాస నగర్ కాలనీలో శ్రీ ధర్మ శాస్త్ర దేవాలయం నందు అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప దీక్షదారులకు అన్నదాన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. శ్రీనివాస్ నగర్ అయ్యప్ప స్వామి దేవాలయం (నిజాంపేట్ శ్రీనివాస్ నగర్) నందు, అయ్యప్ప స్వామి మలధారణ స్వాములకు 22-10-2025 నుంచి 10-12-2025 వరకు మధ్యాహ్నం 12:30 నుండి నిత్యాన్నదానం నిర్వహించబడును. ఇట్టి కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరు. మొదటి రోజు అన్నదాత శ్రీ హరిహర ధర్మ శాస్త్ర పీఠం సభ్యులు మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, ఎస్. సురేష్, ది. చెంగల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, నిజాంపేట్ మాజీ సర్పంచ్ నగేష్ చారీ, దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్, మాజీ కార్పొరేటర్లు రవి కిరణ్ , సీనియర్ నాయకులు బొర్రా చందు, ఆవుల జగన్ యాదవ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, మలధారణ స్వాములు ,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

**- ఎంపీడీవో రాధా రాణి**



**యాచారం, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నాసిరకంగా కాకుండా ప్రధానంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. యాచారంలోని లబ్ధిదారులు చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుధవారం ఎంపీడీవో అధికారులతో కలసి పనుల పురోగతిని పరిశీలించారు. ఎక్కడ జాప్యం వహించకుండా లబ్ధిదారులతా ఇళ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని లబ్ధిదారులకు సూచించారు. అధికారులు పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం ఉపాధి పనుల ద్వారా కొనసాగుతున్న మొక్కల పెంపకాన్ని పరిశీలించారు. మొక్కల సంరక్షణ పట్ల ఎక్కడ నిర్లక్ష్యం వహించవద్దని అన్ని మొక్కల్ని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఇంజనీరు శివ శంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మల తొలగింపు

- తొలగింపు హర్షనీయం:సిఐ సత్యనారాయణ



**యాచారం, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** నిత్యం ప్రయాణించే ప్రయాణికుల, వాహనాల దృష్ట్యా రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్లు, చెట్ల కొమ్మలను తొలగించడం హర్షణీయమని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ చెప్పారు. నానక్ నగర్ నుంచి శివారు వరకు గత నాలుగు రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ నాయకులు చెట్ల తొలగింపు చేపట్టారు. పనుల్ని సందర్శించిన సిఐ మాట్లాడారు. రాకపోకలు కొనసాగించే ప్రయాణికుల భద్రత దృష్ట్యా రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపుతో ప్రమాదాలను నియంత్రించే దిశగా సిపిఎం నాయకులు పనులు చేపట్టడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో సమాజంలో చైతన్యం నింపేలా మరిన్ని ప్రజోపయోగ పనుల్ని నాయకులు నిర్వర్తించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## రంగనాథ్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన శివకుమార్ నేత




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ప్రజల భవిష్యత్తే ధ్యేయంగా హైదరాబాద్ అభివృద్ధే లక్ష్యంగా కనుమరుగైన చెరువులకు జీవం పోస్తూ నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్ సార్ గారినీ కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన లైఫ్ సేవర్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ శివ నేత హైడ్రా కమిషనర్ రంగనాథ్ పుట్టినరోజుని తెలంగాణ ప్రజలు, డిఆర్ఎస్ మరియు హైడ్రా బృందలు పండగల జరుపుకుంటున్నాయని శివ నేత ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



**శామీర్ పేట్, అక్టోబర్ 22, (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు సహజం సేనని మూడుచింతల పల్లి మండలం తహసీల్దార్ వెంకట నరసింహారెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ గా విధులు నిర్వహించిన వెంకట నరసింహా రెడ్డి ఇటీవల కలెక్టరెట్ కు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా బుధవారం కార్యాలయ సిబ్బంది ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెంకట నరసింహా రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగస్తులకు బదిలీలు, పదవీ విరమణలు సహజమేనని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు విధి నిర్వహణలో ప్రజలతో మమేకమై పనిచేసినప్పుడు ఉద్యోగికి మంచి గుర్తింపు వస్తుందన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, ఆయన ను శాలువతో సన్మానించారు. ఈ సమావేశం లో సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా సదర్ ఉత్సవాలు: పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్

### సదర్ లోని దున్నపోతులకు స్వాగతం పలికిన శేరిలింగంపల్లి కార్పొరేటర్





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని లింగంపల్లి విలేజ్ హనుమాన్ టెంపుల్, లింగంపల్లి దర్గా, గంగారాం,రాయదుర్గం ,మాదాపూర్,పలు సదర్ ఉత్సవాలల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ గారు, రాగం అభిషేక్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా సదర్ నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. సదర్ లో డాన్స్ స్టెప్పులు వేసి ఉత్సాహపరిచిన కార్పొరేటర్ గారు. ఉత్సవాల్లో దున్నపోతులు చేసిన విన్యాసాలు అలరించాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... సదర్ పండుగ యాదవులచే ఘనంగా నిర్వహించబడే ఒక సాంస్కృతిక ఉత్సవమని, దీనిని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించిందని అన్నారు. యాదవ సమాజం సదర్ పండుగను తమ పాడి పశువుల పట్ల భక్తి, వాటిపై ఆధారపడిన తమ జీవన విధానానికి ప్రతీకగా జరుపుకుంటారని వివరించారు. యాదవ సమాజానికి జీవనోపాధిగా ఉన్న పశువుల పట్ల వారి భక్తిని, గౌరవాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, నరేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్,ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సాయి,కిరణ్ యాదవ్,సైదులు యాదవ్,సాయి, మల్లేష్ యాదవ్,ఆయా సదర్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసింగ్ పనితీరును ప్రజల నమ్మకం సంతృప్తి అంశాల ఆధారంగా బేరీజు వేయాలి

### ఎల్.బి.నగర్ జోన్ డిసిపి అనురాధ



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి)** దృఢమైన పోలీసింగ్ వ్యవస్థ చట్టాన్ని నిర్భయంగా పక్షపాత వైఖరి లేకుండా న్యాయం వైపు అడుగులు వేస్తూ శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ప్రతి పోలీసు అధికారి క్రమశిక్షణ నిబద్ధత నిజాయితీతో పనిచేయాలని ఎల్.బి.నగర్ జోన్ డిసిపి అనురాధ అన్నారు. రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాల అమలు కోసం ఆమె హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ను వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్,పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై విలువైన పలు అంశాలపై వారికి సూచనలు అందించారు. ప్రాథమిక పోలీసింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని, అందులో భాగంగా బీట్ పహారా, కనిపించే పోలీసింగ్, నిఘ, ఇంటెలిజెన్స్ సేకరణ, అత్యవసర స్పందన, నేర నివారణ,నేర గుర్తింపు, ప్రజాశాంతి భద్రత, సమాజంలో ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ఆమె సూచించారు. పోలీసింగ్ విజయాన్ని కేవలం నేర గణాంకాలను కులమానంగా తీసుకోకుండా పోలీసులపై ప్రజల్లో నమ్మకం విశ్వాసం సంతృప్తి వీటిని బేరీజు వేసుకోవాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి నేరాల నివారణ, దర్యాప్తు పరిపాలన సామర్థ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీస్ వ్యవస్థ పై వారికి నమ్మకాన్ని కలిగించాలన్నారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేయాలని, ప్రజల భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో రికార్డులను పరిశీలించి పోలీసుల పనితీరు పై డీసీపీ అనురాధ సంతృప్తిని వ్యక్తం చేశారు.

# మైలార్దేవుపల్లిలో తప్పిన ప్రమాదం

**నాదర్ గుల్ కు చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బస్సులో అగ్నిప్రమాదం**

**బస్సులో విద్యార్థులు లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం**

**మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వాంబే కాలనీలో ఘటన**

**రాజేంద్రనగర్, అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** నడుస్తున్న స్కూల్ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడా బాంబే కాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాదర్గుల్ కు చెందిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రైవేట్ స్కూల్ (%ూ 08 ఖ+% 8724) బస్సు స్కూల్ నుండి విద్యార్థులను తీసుకొని లక్ష్మి గూడలో విద్యార్థులను వదిలి తిరిగి వెళ్లే సమయంలో బాంబే కాలనీ వద్దకు రాగానే స్కూల్ బస్సులో ఒక్కసారిగా పొగలు రావడంతో స్కూల్ బస్సు డ్రైవర్ హరి ప్రసాద్ వెంటనే గమనించి అప్రమత్తమై రోడ్డు పక్కకు బస్సును నిలిపివేశాడు. అందరూ చూస్తుండగానే బస్సులో మంటలు చెలరేగి స్కూల్ బస్ మంటలు పూర్తిగా అంటుకుని కాలిపోయింది. ఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాద సమయంలో స్కూల్ బస్సులో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బీజేపీకి ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలి

## - గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 (ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ లోని ఓయూ కాలనీ ప్రాంతంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి బీజేపీ పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతుగా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేస్తోంది. యువతకు ఉద్యోగాలు,గృహ నిర్మాణ హామీలు,మహిళలకు భద్రత వంటి అంశాల్లో పూర్తిగా వైఫల్యం చవిచూసింది. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే నడిచే కాంగ్రెస్ నాయకులను ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పాలి,అని తెలిపారు. అదేవిధంగా,జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే, పారదర్శక పాలన కొనసాగాలంటే,ప్రజా సంక్షేమం మరింత వేగంగా జరగాలంటే తప్పకుండా బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలి అని పిలుపునిచ్చారు. బీజేపీ మాత్రమే ప్రజలతో మమేకమై, వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ. దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు



తీసుకువెళ్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించింది. అదే మార్గంలో మన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే, ఈ ఉప ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడం ద్వారా ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలి,అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ రాందీన్, సీనియర్ నాయకులు స్వామి గౌడ్,నరసింహరావు,అనిల్ గౌడ్,సంజీవ్, వరలక్ష్మి ధీరజ్,నరసింహ రాజు,నరేందర్ ముదిరాజ్,అశోక్, సురేష్,దుర్గారామ్,రాఘవేంద్ర, జితేందర్ సింగ్,విశాల్ సింగ్,స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించండి

## - ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ఆర్డీవోకు వినతి

## - భూమి విలువ సుమారు రూ. 2 కోట్లు



**చేవెళ్ల అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):** కబ్జాలే పనిగా పెట్టుకున్న కొందరు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారు. ఆక్రమణలను గుర్తించి భూములను పరిరక్షించాలని గ్రామస్తులు కోరారు. ప్రభుత్వ భూమి పక్కనే కొనుగోలు చేసిన ఓ రియల్ వ్యాపారి ఈ ప్రభుత్వ భూమిపై కన్నేశాడు. ఇదివరకే తను కొన్న పట్టా భూమిలో ప్రభుత్వ భూమి విలీనం చేసుకున్నాడు. గతంలో ఇది గుర్తించిన అధికారులు అతని చెర నుండి విడిపించినప్పటికీ తిరిగి కబ్జా చేశాడు. దీంతో ఓ గ్రామస్తులు బుధవారం స్థానిక ఆర్డిఓ చంద్రకళ ఫిర్యాదు చేశాడు. వివరాలిలా ఉన్నాయి. చేవెళ్ల మున్సిపాలిటీలోని విలీన గ్రామం కందాడలోని సర్వేనెంబర్ 779లో సుమారు విస్తీర్ణం 1:00 ఎకరం ప్రభుత్వ భూమి ఉంది. దీని పక్కనే ఉన్న పట్టా భూముల్లో వెంచర్లు వెలిశాయి. ఎకరం దాదాపు రూ. 2%-%3 కోట్లు ధర పలుకుతుంది. ఈ విషయాన్ని గత ఆరు నెలల క్రితం గ్రామస్తులు చేవెళ్ల ఆర్డీవో, తహసీల్దార్కు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు అప్పట్లో రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకుని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. కానీ.. భూమి చుట్టూ కంచె వేయడం, అందులో బోర్డు పాతడం మరిచారు. నెలలు గడవడంతో ఆ రియల్టర్ తిరిగి ప్రభుత్వ భూమిని దున్ని చదును చేశాడు. ఈ క్రమంలో గ్రామస్తుడు ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ బుధవారం ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు.

**ప్రభుత్వ భూమి కబ్జా చేస్తే చర్యలు తప్పవు**
**ఆర్డీవో చంద్రకళ**

ఎవరైనా ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే చర్యలు తప్పవని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ హెచ్చరించారు. కందాడ గ్రామంలోని సర్వేనెంబర్ 779లో కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని వెంటనే కాపాడాలని తహసీల్దారు ఆదేశించారు. తక్షణమే భూమి చుట్టూ పెన్సింగ్ వేయాలని, ప్రభుత్వ భూమి అని తెలిసేలా బోర్డు పాతించాలని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్యను ఆదేశించారు.

# చెన్గేష్ పూర్ కొత్త కాలానికి విద్యుత్ కాంతులు

## -ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ కార్యకర్తలు



**తాండూరు అక్టోబర్ 22 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం చెన్గెస్ పూర్ గ్రామ శివారులోని కొత్తకాలనీ లో గత కొన్ని రోజులుగా విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిమయంగా ఉండేదని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జి శ్రీనివాస్ పేర్కొన్నారు. దీంతో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కాలానికి విద్యుత్ సరఫరా చేసేందుకు అదనంగా ట్రాన్స్ఫార్మర్ తో పాటు విద్యుత్ స్తంభాలు, తీగలు అవసరమని కాంగ్రెస్ కార్యకర్తల విన్నపంతో స్పందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కొత్త కాలనికి విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినందుకు విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. బుధవారం రోజు కొత్త కాలనీలో అవసరమైన విద్యుత్ స్తంభాలతో పాటు విద్యుత్ నియంత్రణ కోసం ట్రాన్స్ఫార్మర్ ను అమర్చడం కోసం విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకున్నట్లు వారు చెప్పారు. దీంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జి శ్రీనివాస్, వై ప్రవీణ్ కుమార్ గౌడ్, గుండప్ప ముదిరాజ్, నరేష్ ముదిరాజ్, ఎరుకలి రాములు పలువురు కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నట్లు చెప్పారు.



# 11 వ రోజున రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



**షాబాద్ అక్టోబర్ 22(ప్రజా జ్యోతి)** బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ షాబాద్ మండల కేంద్రంలో బీసీ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన 11 వ రోజున రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి గారు. ఈ యొక్క కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు ఖజామియా పటేల్, జనార్దన్ రెడ్డి, తమ్మలి రవీందర్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల స్వామి, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# దిగ్విజయంగా కొనసాగుతున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర

## -స్వాములకు భిక్షఏర్పాటు చేసిన వినోదమ్మ



**చేవెళ్ల అక్టోబర్ 22(ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో దిగ్విజయంగా కొనసాగుతుంది. బుధవారం అయ్యప్ప స్వాముల మహా పాదయాత్ర చాగలమర్రి హరిహర క్షేత్రానికి చేరుకున్నారు. అయ్యప్ప స్వాములకు సంగారెడ్డి జిల్లా గుంతపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు జంగయ్య గౌడ్ ధర్మపత్ని వినోదమ్మ స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ.. కార్తీక మాసంలో ఉపవాసం చేసిన వ్రతాలు చేసిన అన్నదానాలు చేసిన అద్భుతమైన ఫలితాలు ఉంటాయని తెలిపారు. బిక్ష ఏర్పాటు చేసిన వినోదమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అందవాడ వెంకటేష్ గురుస్వామి మురళి గౌడ్ స్వామి లక్ష్మణ్ సెట్ స్వామి మహేందర్ గౌడ్ స్వామి శ్రీనివాస్ గౌడ్ స్వామి వెంకట్ స్వామి ఉరెళ్ళ రాంప్రసాద్ స్వామి తదితర స్వాములు పాల్గొన్నారు.

# మోత్కుపల్లి మైసయ్య కుటుంబానికి చేయూత

## మాజీ సర్పంచ్ రామచందర్,రత్నం



**మొయినాబాద్ :అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన మైసయ్య ఎల్లమ్మ దంపతుల కూతురు వివాహానికి కానుకగా బుధవారం ఉదయం మోత్కుపల్లి మాజీ సర్పంచ్ రామచందర్, రత్నం సర్పంచ్ ఉన్నప్పుడు గ్రామంలో పెళ్లి ఉన్న కుటుంబంలో పదివేల 116, రూపాయలు కానుకగా కుటుంబానికి సహాయం అందిస్తుండే, అదే కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పదవి లేకపోయినా ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తూనే ఉన్నాడు, సహాయం పొందిన వారు మాజీ సర్పంచ్ రామచందర్ ,రత్నం కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో శేఖర్, ప్రశాంత్, రవి, శ్యామలమ్మ, యశోద, బాలమణి, శోభ తదితరులు పాల్గొన్నారు,